RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | గురువారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 250 | సెప్టెంబర్ 04, 2025 | వెల : రూ.3-00



సేవకు మారుపేరు ఎన్ఎస్ఎస్

2లో..

- స్థానిక ఎన్నికల వేళ నెగెటివ్ ఇంపాక్ట్!
- బీఆర్ఎస్ పార్టీలో ఆగమాగం.. శ్రేణుల్లో కలవరం.. !
- పార్టీ నేతలపై అధినేత తనయ సంచలన కామెంట్స్
- 'కాళేశ్వరం' నిర్మాణంలో అవినీతి పై విస్తృత చర్చ!?
- కేసీఆర్ స్వయంగా క్లారిటీ ఇస్తేనే పార్టీ పదిలం!?



# "గులాబీ" కకావికలం!?

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

ఇగ స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండాకు పూర్వ వైభవం వస్తుందనుకునే బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులకు చుక్కెదురైనట్టే..! అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ వరుస పరాభవాల నేపథ్యంలో..రజతోత్సవ సభ కొంత మేరకు జోష్ నింపింది. కానీ, పార్టీలో అంతర్గత విభేదాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నట్టు కనిపించినా.. అంతలా పార్టీ ఇమేజ్‌కు పెద్దగా డ్యామేజ్ కాలేదు. కానీ, స్వయంగా పార్టీ అధినేత కేసీఆర్ తనయ పార్టీకి నష్టం కలిగించే కామెంట్స్ చేయడమే కాకుండా..పార్టీ నేతలు హరీశ్‌రావు, సంతోష్‌రావులను డైరెక్ట్‌గా టార్గెట్ చేసి ఆరోపణలు చేయడం సంచలనమైంది. ఈ క్రమంలోనే ఆమె పార్టీ నుంచి సస్పెండ్ కావడం, పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడం జరిగింది. ఇదంతా చకచకా గంటల వ్యవధిలో జరిగిపోయినట్టు కనిపిస్తున్నా.. చాలా కాలం నుంచి పార్టీ లోపల నేతల మధ్య విభేదాలు ఉండటం.. ఇప్పుడు బయటపడటం స్పష్టమౌతున్నట్టు రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు రాష్ట్ర సర్కారు సమాయత్తమవుతున్న వేళ గులాబీ పార్టీకి క్షేత్రస్థాయిలో గడ్డు పరిస్థితి ఏర్పడేలా ప్రస్తుత పరిణామాలున్నాయని పేర్కొంటున్నారు.

**- అధినేత నోరు విప్పి శ్రేణులకు భరోసా ఇచ్చేనా?**

కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై రాష్ట్ర సర్కారు కేసును సీబీఐకి అప్పగించగా, ఓ వైపు కేసులకు భయపడమంటూ బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపాయి. మరో వైపున కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ స్వయంగా పార్టీ అధినేత కేసీఆర్ తనయ కవిత పేర్కొనడంతో.. గులాబీ పార్టీ శ్రేణుల్లో కలవరం ఏర్పడు తున్నది. అసలేం జరిగింది? అనేది తెలియక సతమతమవడమే కాక.. పార్టీలో పరిస్థితులు గందరగోళంగా మారి ఆగమాగం అయ్యే చాన్సెస్ ఎక్కువగా ఉన్నాయని కొందరు కార్యకర్తలు పేర్కొంటున్నారు. ఇటువంటి గడ్డు పరిస్థితుల్లో గులాబీ పార్టీ శ్రేణుల్లో మనోధైర్యం, నూతనోత్తేజం, ఉత్సాహం నింపాలంటే స్వయంగా కేసీఆర్ తెరపైకి వచ్చి క్లారిటీ ఇవ్వాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. తద్వారా మాత్రమే గులాబీ పార్టీ క్షేత్రస్థాయిలో నిలబడేలా చాన్సెస్ ఉంటాయని, లేదంటే కేడర్ 'చే'జారే చాన్సెస్ ఉంటాయని చెబుతున్నారు. చూడాలి మరి.. గులాబీ పార్టీకి మరోసారి జవసత్వాలు నింపడంలో కేసీఆర్ ఏ రకమైన వ్యూహాలను అనుసరిస్తారో..

# ఇంకెన్నాళ్లు ఈ తిప్పలు..!



**వేద న్యూస్, ధర్మపురి:**

ఈనాటి రోజులలో ఇంతటి దౌర్భాగ్యపు పరిస్థితి ఇంకా ఎన్నాళ్ళు చూడడటం జరుగుతుందో మరీ అని రైతు రాష్ట్ర నాయకులు'వేముల విక్రమ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం రోజున జగిత్యాల జిల్లా లోని ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో ఉన్న వ్యవసాయ మండల అధికారి కార్యలయం మరియు డివిజన్ అధికారి కార్యాలయం కు వెళ్లే మార్గంలో మురుగునీటి మడుగు వలన కలుగుతున్న ఇక్కట్లను పరిశీలించి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అటూ అధికారులు సిబ్బంది రైతులు ఎన్నో ఏళ్లుగా తీవ్రాతి తీవ్ర ఇక్కట్లు పడుతున్న సమస్య పరిష్కరించే నాధుడే కారువయ్యాడు అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికయినా ప్రభుత్వం స్పందించి యుద్ధ ప్రతిపాదికన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు. లేని పక్షంలో తగిన కార్యాచరణ చేపడుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీవినాయక రైతు మిత్ర సంఘము, కోసునూర్ పల్లె కార్యదర్శి బుక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## 5వ తేదీన జీపీఓలకు నియామకపత్రాలు జారీ

**వేద న్యూస్,వరంగల్:**



గ్రామ పరిపాలన అధికారులుగా ఎంపికైన అభ్యర్థులు నియామక పత్రాలు అందుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సిసిఎల్ఏ మరియు రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ సూచించారు. బుధవారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఈ వీసీ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం అమలులో భాగంగా...జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైటెక్స్ లో సీఎం

మిగతా 3వ పేజీలో..

# ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదు

- బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన సీఎం

**వేద న్యూస్, చంద్రుగొండ :**




వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో మరో నాలుగున్నర ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బెండాలపాడులో ఇందిరమ్మ ఇండ్ల పైలాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకుని గృహ ప్రవేశం చేసుకున్న కుటుంబాలతో కొద్దిసేపు గడిపారు. గృహ ప్రవేశం చేసిన ఇండ్లను

మిగతా 4వ పేజీలో..

## బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు చేపట్టండి

**వేద న్యూస్, వరంగల్:**



నగరంలో బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఎన్ ఐ యు ఏ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్) సెక్రటరీ నితేష్ అనిరుత అన్నారు.బుధవారం డిల్లీ నుండి ఎన్ ఐ యు ఏ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో నగరం నుండి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వర్చువల్ గా పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఎన్ ఐ యు ఏ సెక్రటరీ మాట్లాడుతూ నగరం లో కాంప్రెషెడ్ బయోగ్యాస్ ప్లాంట్( సి బి జీ) ఏర్పాటు కొరకు డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డి పి ఆర్) తయారు చేయాలని ఇందుకు సంబంధించి సమగ్ర అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని ప్రాజెక్ట్ లో భాగంగా సేకరించిన చెత్త పరిమాణాన్ని లెక్కించడం తదితర అంశాల పై సెక్రటరీ తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక

# సమ్మక్క-సారక్క జాతర

- వన దేవతల జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలి
- రాష్ట్ర సచివాలయంలో మేడారం మాస్టర్ ప్లాన్ సమీక్షా సమావేశంలో మంత్రి కొండా సురేఖ

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**



తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సమ్మక్క సారక్క వనదేవతల జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయం కాన్ఫరెన్స్ రూంలో మేడారం మాస్టర్? ప్లాన్? సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో జరగగా మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ములుగు కలెక్టర్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు. పలుమార్లు కుంభమేళలు నిర్వహించిన సంస్థకు మాస్టర్ ప్లాన్ నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్టు అధికారులు మంత్రులకు వివరించారు. సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మేడారం దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్ ను మంత్రులు ప్రత్యేకంగా పరిశీలించారు. డిజైన్లలో చేయాల్సిన మార్పులపై మంత్రులు సూచనలు చేశారు. మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహా మేడారం జాతరలోపు పూర్తి చేయాల్సిన పనులను త్వరగా చేపట్టాలని మంత్రులు సూచించారు. సమ్మక్క సారలమ్మ పూజారులతో చర్చించి వారి అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. భక్తుల

మిగతా 3వ పేజీలో..

# సేవకు మారుపేరు ఎన్ఎస్ఎస్

**వేద న్యూస్, వరంగల్:**




ఏవీవి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ,అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షత వహించి వాలంటీర్ల ఉద్దేశించి మాట్లాడుతూ ఈ జాతీయ సేవా పథకం గాంధీజీ ఆశయాల కనుగుణంగా 24 సెప్టెంబర్ 1969 లో "నాకోసం కాదు మీకోసం" అనే మోటో తో భారత ప్రభుత్వ యువజనులు మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించబడినది దీని యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థులకు సమాజం పట్ల పరిపూర్ణ అవగాహన కలిగి ఉంచడమే మరియు విద్యార్థులను తరగతి గదులకే పరిమితం కాకుండా సమాజ సేవ ద్వారా తమ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించి, ఉన్నత పౌరులుగా తీర్చి తీర్చిదిద్దడం దీని యొక్క లక్ష్యం అని అన్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ఎన్ఎస్ఎస్ లో వివిధ సామాజిక రుగ్మతలపై అవగాహన కార్యక్రమాలు చైతన్య కార్యక్రమాలు లఘు నాటికలు,ర్యాలీలు ద్వారా ప్రజలను చైతన్య పరిచారని ముఖ్యంగా రక్తదానము, హెచ్ఐవి,పర్యావరణ పరిరక్షణ,ఓటర్ అవేర్నెస్ మరియు మేడారం జాతరలో సేవలు విద్యార్థులకు శ్రమ విలువ, నాయకత్వ లక్షణాలు, సమాజం పట్ల అవగాహన లభిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్ సంజీవ , బరపాటు గోపి , అధ్యాపకులు డాక్టర్ ఎస్ అనిత, జి శ్రీనివాస్ ,డాక్టర్ వి శ్రీధర్, వై చండీశ్వర్, విజ్ఞాన్ , స్వప్న పాల్గొన్నారు.

# చేనేత రంగం పై జిఎస్టి ఎత్తివేయాలి

**వేద న్యూస్, వరంగల్ :**

కేంద్ర ప్రభుత్వం తక్షణమే చేనేతపై జీఎస్టీ ఎత్తి వేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. గతంలో ఏనాడు ఏ ప్రభుత్వం కూడా చేనేత రంగంపై పన్నులు విధించలేదని కానీ మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం చేనేత పై జిఎస్టి విధించి చేనేత పరిశ్రమకు ,కార్మికులకు తీరని అన్యాయం చేయడమే కాకుండా వినియోగదారు లపై భారం మోపిందన్నారు. జిఎస్టి వలన చేనేత రంగం తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టి వేయబడి దేశవ్యాప్తంగానేతన్నలు ఉపాధి కోల్పోయి ఆకలి చావులకు ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితి దాపురించిందన్నారు. చేనేత పై జిఎస్టి వలన నూలు రంగులు రసాయనాల ధరలు పెరగటంతో వస్త్రాల ధరలు పెరిగి సామాన్యులకుఅందుబాటులో లేనందు వలన చేనేత ఉత్పత్తుల విక్రయాలు లేక చేనేత పరిశ్రమ ఇబ్బందులను ఎదుర్కొంటుందని, చేనేత సహకార సంఘాలు , మాస్టర్ వీవర్స్ నష్టాల ఊబిలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం తర్వాత రెండవ పెద్ద ఉపాధి రంగమైన చేనేతను పాలకులు ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కోట్లాదిమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించడమే కాకుండా చేనేత వస్త్రాలు ధరించడం వలన ప్రజల ఆరోగ్యం కూడాకాపాడబడు తుందన్నారు. బడా మిల్లుల పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేస్తూ చేనేతను బలి చేయడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వానికి చేనేత పై



ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఢిల్లీలో జరుగుతున్న 56 వ జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో చేనేత పై జిఎస్టి తొలగించి చేనేతను కాపాడాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు. లేనిచో నేతన్నల ఆగ్రహానికి గురై తగిన మూల్యం చెల్లించు కోవలసి వస్తుందని హెచ్చరించారు.

# 54 పిండి వంటలతో మహా నైవేద్యం

**వేద న్యూస్, వరంగల్ :**



వరంగల్ మహానగరం కరీమాబాద్ నాని మియా తోటలోని శ్రీ గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. కాలనీ వాసుల ప్రతిరోజు సతీసమేతంగా పూజల్లో పాల్గొంటూ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రతిఏటా ఉత్సవాలలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. బుధవారం రోజున స్వామివారికి 54 పిండి వంటలతో మహా నైవేద్యాన్ని సమర్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామంలోని రోడ్డు నెంబర్ 16 విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహం వద్ద బుధవారం రోజు మహిళలు కుంకుమ పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, గణనాధుని ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులైనరు. అనంతరం గణనాథులు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండప నిర్వాహకులు మాట్లాడుతూ, గత కొన్ని ఏళ్లుగా సంవత్సరాలుగా నిరంతరంగా ఈ వినాయక విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నామని, ప్రతి సంవత్సరం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**వేద న్యూస్, శాయంపేట:**



శాయంపేట మండలంలోని జిల్లా పరిషత్ బాలిక ల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నా శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్.ఈసందర్భంగాఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరాల బారిన పడుతున్న వారిలో యువత ఎక్కువ సంఖ్యలో ఉన్నారని,చారవణిలో ఆకట్టుకునే ప్రకటనలు చూసి అత్యాశకు పోయి సైబర్ మోసగాల్లో వలలో చిక్కుకోవద్దన్నారు. విద్యార్థులలో సైబర్ నెరాలపై చైతన్యం తీసుకరవలనే ఉద్దేశ్యంతో జిల్లాలోని విద్యాసంస్థలలో సైబర్ వారియర్ల చేత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థినులు సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియనీ వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని తెలిపారు.సైబర్ నేరానికి గురైనప్పుడు వెంటనే 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయాలని భయపడవద్దని తెలిపారు. సైబర్ మోసలు ఎలా జరుగుతాయని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల లకు అలవాటుపడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని,గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో విద్యార్థులు కూడా భాగస్వామ్యం కావాలని,గంజాయి లాంటి మత్తుపదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ వారికి అందివ్వాలని తెలిపారు. విద్యార్థులు చేడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుని,కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ఎస్సై అన్నారు.ఈకార్యక్రమంలో పోలీసులు , పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని లు పాల్గొన్నారు.

# మహిళలకు చీరల పంపిణీ

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**



ప్రజా సేవే తన ఏజెండాగా ముందుకెళు తున్నాడు ఓ యువ నాయకుడు..గత కొన్నేళ్ల నుంచి కార్యక్రమం ఏదైనా..అందులో సేవా దృక్పథమే తన బాధ్యతగా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఇందులో భాగంగానే.. బుధవారం మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 36వ డివిజన్ లోని ఆదర్శ నగర్, జీబీ నగర్, పుప్పాలగుట్ట, చంద్రవదన్ కాలనీ, ఏసీ రెడ్డి నగర్, చింతల్ ప్రాంతాల్లో ప్రతిష్టంప చేసిన వినాయక మండపాల వద్ద ఆయా ప్రాంతాలకు చెందిన 200 మంది ఆడబిడ్డలకు సుమారు లక్ష రూపాయల విలువ చేసే చీరలను స్థానిక బీజేపి నాయకులు ఆడెపు వెంకటేష్ బుధవారం ఉచితంగా అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నేటి తరంలో వినాయక ఉత్సవాల్లో భాగంగా ఎక్కడ చూసినా డీజే శబ్దాలతో ఇతరాత్ర ఆధునిక పోకడలతో సంస్కృతికి భిన్నంగా జరుగుతున్నా యన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మన ఆచార వ్యవహారాలు, సంప్రదాయలకు అనుగుణంగా మహిళలంతా ఒకే వేశాధారణాలతో ఉత్సవాలు జరుపుకోవాలనే సదుద్యేశ్యంతో మహిళలకు చీరలు పంపిణీ చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో వినాయక మండప అధ్యక్షులు, కమిటీ సభ్యులు, యూత్ మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం

**వేద న్యూస్, మరిపెడ:**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ లో మరి పెడ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మరిపెడ పద్మశాలి సేవా సంఘం కమిటీ సభ్యులు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దేవరశెట్టి కృష్ణమూర్తి, కోమటి వీరన్న, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, దేవరశెట్టి వెంకన్న, తుమ్మ సత్యం, గూడూరు శ్రీనివాస్, దేవరశెట్టి శ్రీశైలం, వెళ్లే శంకర్, హరికృష్ణ, దేవరశెట్టి కృష్ణ, దేవరశెట్టి లక్ష్మయ్య, దేవరశెట్టి జనార్ధన్, బోడ భాస్కర్, తుమ్మ ఉప్పలయ్య, బుదారపు శ్రీను, రామచంద్రం, పెండం యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ

**వేద న్యూస్,ఇల్లంతకుంట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని కంది కట్కూర్ మరియు రహీం ఖాన్ పేట పల్లె దవాఖాన లో జిల్లా ఇమ్యునైజేషన్ వైద్యాధికారి డాక్టర్ సంపత్ కుమార్. మరియు జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేసి అన్ని రికార్డ్స్ ని పరిశీలించడం జరిగింది. అదే విధంగా ఇమ్యునైజేషన్ సెషన్, చిన్న పిల్లలు మరియూ గర్భిణీ స్త్రీలకు ఇచ్చే టీకాలను అబ్జర్వ్ చేసి క్లుప్తంగా పరిశీలించడం జరిగింది.వ్యాక్సిన్ ఇచ్చిన తర్వాత తప్పనిసరిగా రెండు గంటల వరకు వైద్య సిబ్బంది అబ్జర్వేషన్ లోనే ఉండాలని చెప్పారు.అలాగే ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ కొత్తగా ప్రారంభించిన ఎన్ సి డి స్క్రీనింగ్ ని ప్రజలందరూ సహకరించి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా ప్రతి నెల బీపీ షుగర్ పేషెంట్లు తప్పనిసరిగా పల్లె దావకాన పరిధిలో ఉన్న వైద్య సిబ్బందితో పరీక్షలు చేసుకోవాల్సిందిగా సూచించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె దవాఖాన లో అందించే 12 రకాల హెల్త్ సర్వీస్ ప్యాకేజీలను మరియు పాయింట్ ఆఫ్ కేర్ కింద 14 రకాల రక్త మూత్ర పరీక్షలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అదే విధంగా సీజనల్ వ్యాధుల అరికట్టడంలో భాగంగా జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు ప్రతి పల్లె దవాఖాన మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నీ అన్ని గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని నీటి నిల్వ ఉండకుండా ప్రతీ మంగళవారం మరియు శుక్రవారం డ్రై డే కార్యక్రమాల్లో ప్రజలందరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వ్యక్తి గత శుభ్రత పాటించాలాన్నారు, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది, పరిశుభ్రతే ఆరోగ్యానికి ఆయుధం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనేషన్ వైద్యాధికారి డాక్టర్ సంపత్ కుమార్, జిల్లా ఎన్సిడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ , ఏఎన్ ఎం స్, ఆశాలు, మిగతా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సామూహిక నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేద్దాం

**వేద న్యూస్, చొప్పదండి:**



ప్రతి సంవత్సరం హిందూ ఉత్సవ సమితి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకునే సామూహిక నిమజ్జనోత్సవాల్లో చొప్పదండి పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని హిందూ ఉత్సవ సమితి నాయకులు పిలుపునిచ్చారు. ఈ సంధర్భంగా చొప్పదండి పట్టణంలోని మార్కండేయ దేవాలయం నందు సామూహిక గణేష్ నిమజ్జనోత్సవ కరపత్రాన్ని విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు పూర్తి చేసుకున్న తర్వాత రోజునే శుక్రవారం గణేష్ నిమజ్జనం చేయాలని ఉత్సవ సమితి నిర్ణయించిందని, ఈ మేరకు హిందూ సమైక్యతను చాటి చెప్పేందుకు ఏర్పాటు చేయబడ్డ వినాయక నిమజ్జనోత్సవాల్లో భాగంగా 5వ తేది శుక్రవారం రోజున మధ్యహ్నం 2 గంటల నుండి స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, ఈ ఉత్సవంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ఎన్నం మునీందర్ నాయకులు కటుకం మల్లిఖార్జున్, మోలు మూరి రమేష్, దండె లింగన్న, దూస రాము, పొన్నాల తిరుపతి, బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేష్, చిల్ల శ్రావణ్, దండె సత్యానందం, గుర్రం ఆనంద రెడ్డి, దండె మహేష్, గుండేటి శివ శంకర్, చెట్టిపెల్లి కిషన్, ఉడుత శంకరయ్య, సిరిపురం శ్రీనివాస్, భోగ హరికిషన్, సిరిపురం లింగమూర్తి, ఆంజనేయులు, అనుమండ్ల లక్ష్మీరాజం, రాజు బద్దం శశి, స్వర్గం శ్రీనివాస్, జాగిరి రాజేందర్, ఎలిగేటి నాగరాజు, సంతోష్ గుప్తా, గుండ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక సమ్మక్క-సారక్క జాతర

సందర్శనార్థం అమ్మవారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా..తగిన మేరకు డిజైన్లు మార్చాలన్నారు. భక్తుల సందర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తద్వారా ఎలాంటి జాప్యం లేకుండా సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుందని మంత్రులు చెప్పారు. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమ్మక్క సారలమ్మ సేవ కోసం జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమిం చాలన్నారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా మేడారం పరిసరాలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా మేడారం జాతరకు రూ. 150 కోట్లు ప్రజా ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు కేటాయిస్తామన్నారు. జాతర నిర్వహణ ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ డిజైన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఆయన అనుమతి తీసుకున్న తర్వాత ముందుకు వెళతామన్నారు. మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారుల ను భాగస్వామ్యం చేస్తామన్నారు. సమ్మక్క సారలమ్మల త్యాగాన్ని ఔన్నత్యాన్ని మరింత చాటి చెప్పే విధంగా మేడారం ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తామన్నారు. సమ్మక్క, సారలమ్మ దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూ వస్తుందని మంత్రులు చెప్పారు. దేశ విదేశాల నుంచి వచ్చే వారి కోసం సకల సౌకర్యాలు కల్పించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు జరిగితే మేడారం జాతర మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతర సమయంలో వెహికల్ మేనేజ్మెంట్ సరైన విధంగా ఉండేలా డిజైన్‌లు రూపకల్పన చేయాలన్నారు. ప్యూరిఫైడ్ వాటర్ అందించాలని మంత్రి సురేఖ సూచించారు. బెల్లం కింద పడకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అడ్లూరి సలహానిచ్చారు. బ్యాటరీ వెహికల్స్ ను వినియోగించుకోవాలన్నారు. క్రౌడ్ మేనేజ్ మెంటుకి ఏఐ ఎనబుల్డ్ కెమెరాలను ఉపయోగించాలన్నారు. సేవా పద్ధతిన భక్తులను మ్యాన్ పవర్ కింది వినియోగించుకోవాలన్నారు. వనజాతర వస్తున్న తరుణంలో దారి పొంటి ఉన్న టెంపుల్స్ ను కూడా అవసరమైన మేరకు అలంకరణ చేయాలన్నారు. ఈ క్రమంలో భక్తులు ఆయా టెంపుల్‌లను దర్శించుకుంటారని మంత్రి సురేఖ చెప్పారు. జాతర వెళ్ళే దారి ఇందిరా మహిళా క్యాంటీలను ద్వారా తినుబండారాలను అందే విధంగా చూడాలన్నారు. అవసరమైతే అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలను వివిధ ప్రదేశాల్లో ఉపయోగించుకొని తగు సేవలు భక్తులకు అందజేయాలన్నారు. జాతర విజయవంతం రహదారులపై ఆధారపడి ఉంటుందని... అందుకే, మేడారం - ఊరట్టం, మేడారం - కన్నెపల్లితో పాటు మరో నాలుగు మార్గాల విస్తరణ పనులు చేపడుతున్న వివరాలు మంత్రులకు అధికారులు తెలిపారు. నేషనల్ హైవే అధికారులతో అవసరమైతే మరొకసారి రివ్యూ చేయాలని మంత్రులు నిర్ణయించారు. సమ్మక్క, సారక్క అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో పూర్వం నుంచి చోటుచేసుకున్న మార్పులు, పూజారుల ప్రమేయం, అంగీకారంతోనే చేయాలని మంత్రులు అధికారులకు సూచించారు. గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని మాస్టర్ ప్లాన్ లో భాగంగా దాన్ని క్రమబద్దీకరించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. డిసెంబర్ వరకు ఎంతమేరకు వర్కులు పూర్తవుతాయో చెప్పాలన్నారు. మాస్టర్? ప్లాన్?లో మొత్తం రెండు ఫేజ్?లు గా స్థానికంగా అభివృద్ధి పనులు చేపడుతున్నరని అన్నారు.

# 5వ తేదీన జీపీఓలకు నియామకపత్రాలు జారీ

రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. అలాగే అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు.వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాకు సంబందించి 165 మంది గ్రామ పరిపాలనాధికారులుగా నియామక పత్రాలు తీసుకోనున్నారని... ఇందుకు తగ్గ పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తు తగు చర్యలు తీసుకొంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విసిలో డి ఆర్ వో విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**వేద న్యూస్, సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నెహ్రూ యువ కేంద్రం కరీంనగర్ వారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో మేరా యువ భారత్ మై భారత్ ఫ్లాగ్ షిప్ స్కీమ్స్.కేంద్ర ప్రభుత్వ పథకాల పైన వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముందుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మాట్లాడుతూ యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ముఖ్య అతిథిగా హాజరయిన నెహ్రూ, యువ కేంద్రం కరీంనగర్ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం వెంకట్ రాంబాబు, యువతను ఉద్దేశించి మాట్లాడుతూ మై భారత్ ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ యొక్క ఉద్దేశాన్ని మై భారత్ నిర్వహించే వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.అదే మాదిరిగా ప్రకృతి ద్వారా వచ్చేటువంటి వివిధ ఉత్పత్తులను ఏ విధంగా మార్కెటింగ్ చేయాలి, ఎక్కడ చేయాలి, అనే అంశాల పైన వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిధులుగా హాజరయిన సైబర్ క్రైమ్ అధికారి వెంకటరమణ, సైబర్ నేరాలు, నేరగాళ్ల గురించి , డిజిటల్ అరెస్ట్, హనీ ట్రాప్ గురించి తెలియజేశారు. ఎ. సంతోష్ కుమార్,ఎం సి ఆర్ హెచ్ఆర్డి రిసోర్స్ పర్సన్ మాట్లాడుతూ టైం మేనేజ్మెంట్ డిసిప్లేన్ అదే మాదిరిగా కొన్ని సైబర్ నేరాలకు సంబంధించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న 60 మంది యువతి, యువకులకు, అతిధుల చేత ప్రభుత్వ పథకాల బుక్స్



ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోమై భారత్ వాలంటరీ గంగిపల్లి స్వామి కుమార్,జిల్లా గ్రంధాలయ సంస్థ గ్రేడ్ 2 గ్రంథపాలకుడు బి శంకరయ్య,గ్రేడ్ 3 గ్రంథ పాలకుడు కే మల్లయ్య, త్రిశూల్ యూత్ అధ్యక్షుడు రాజు రావు, జింక అనిల్, నజీర్, యువతి,యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేత

**వేద న్యూస్, చొప్పదండి:**

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలోకమ్యూనిటీ హాల్ స్థలం ఆక్రమణకు గురవుతున్నందున చొప్పదండి పట్టణం 9వ వార్డు పరిధిలో గల కమ్యూనిటీ హాల్ స్థలం ఆక్రమణకు గురవుతున్నందున, ఇట్టి స్థల విషయం పై మున్సిపల్ కమిషనర్ చొప్పదండి నాగరాజు నకు వినతి పత్రం ను సమర్పించారు. ఇట్టి స్థలంలో అక్రమంగా నిర్మాణం చేపడుతున్న వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకొని అట్టి నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు కడారి గంగరాజు, ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అరవింద్, మాజీ కౌన్సిలర్ కొత్తూరి మహేష్, మాజీ పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, వడ్లూరి నరేష్, మాజీ ప్రజా ప్రతినిధి కల్లెపెల్లి కనకయ్య, పట్టణ ఉపాధ్యక్షులు కనకం శ్రీనివాస్, కొత్తూరి దినేష్, అనంతుల నరేష్, కడారి హరీష్, కొత్తపెల్లి కుమార్, కొత్తూరి కార్తీక్, తప్పట్ల కరుణాకర్, పెద్దెల్లి జగదీష్, కాంపెల్లి బంటి, పులిపాక సాయి కుమార్, సంఘ



సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శిగా డాక్టర్ సూరం రాము



**వేద న్యూస్,శాయంపేట:**

హనుమకొండ జిల్లా శాయంపేట మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శిగా డాక్టర్ సూరం రాము ఫిజికల్ డైరెక్టర్ జెడ్ పి హెచ్ ఎస్ (బాలుర) శాయంపేట ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల విద్యాశాఖ అధికారి గడ్డం బిక్షపతి తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శాయంపేట బాలుర పాఠశాల లో జరిగిన సమావేశంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న పీఈటి, పిడి లు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు సూరం రాము ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గడ్డం బిక్షపతి, జడ్.పి.హెచ్.ఎస్ బాలుర ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయురాలు జి. పద్మ , టి.ఆర్.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు బాసిరి రాజి బాపు రావు , బాలుర పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయునిగా రమేష్ ఎంపిక



**వేద న్యూస్, చొప్పదండి:**

చొప్పదండి పట్టణంలోని సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గణితశాస్త్ర ఉపాధ్యాయులు గుమ్మడి రమేష్ ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. ఈ మేరకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్లో ముందస్తుగా నిర్వహించిన అవార్డుల ప్రధాన ఉత్సవంలో ఆయన జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు.జిల్లా కలెక్టర్ పమేల సత్పతి గుమ్మడి రమేష్ కు అవార్డును ప్రశంస పత్రం అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా సిద్దార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. తమ పాఠశాలలో అత్యున్నత బోధనను అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో కార్పొరేట్కు దీటుగా విద్యను అందిస్తున్నామని తెలిపారు.

# మనోరంజన్ కోర్టుకు హాజరైన నాగార్జున, నాగచైతన్య



**- మంత్రి కొండా సురేఖపై నాగార్జున పరువు నష్టం దావా**

**- న్యాయమూర్తి ఎదుట వాంగ్మూలం నమోదు చేసిన తండ్రీకొడుకులు**

**వేద న్యూస్ డెస్క్:**

ప్రముఖ సినీ నటులు అక్కినేని నాగార్జున, ఆయన కుమారుడు నాగచైతన్య బుధవారం హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. మంత్రి కొండా సురేఖపై వారు దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసులో భాగంగా వారిద్దరూ న్యాయస్థానం ముందు తమ వాంగ్మూలాలను నమోదు చేశారు. మంత్రి కొండా సురేఖ గతంలో చేసిన కొన్ని వ్యాఖ్యలు తమ కుటుంబ ప్రతిష్ఠకు, పరువుకు నష్టం కలిగించేలా ఉన్నాయని ఆరోపిస్తూ నాగార్జున కోర్టులో పరువు నష్టం దావా వేశారు. ఈ కేసుకు సంబంధించిన విచారణలో భాగంగా, నాగార్జునతో పాటు నాగచైతన్య కూడా తమ వాదనలను న్యాయమూర్తి ఎదుట రికార్డు చేయించారు. నాంపల్లిలోని మనోరంజన్ కోర్టులో ఈ విచారణ జరిగింది. ఇద్దరు ఒకేసారి కోర్టుకు రావడంతో అక్కడి ప్రాంగణంలో కాసేపు సందడి నెలకొంది. ఈ కేసు విచారణలో తండ్రీకొడుకులు తమ స్టేట్‌మెంట్లను న్యాయమూర్తికి సమర్పించడం కీలక పరిణామంగా భావిస్తున్నారు. నాగార్జున, నాగచైతన్య వాంగ్మూలాలను నమోదు చేసుకున్న న్యాయస్థానం ఈ కేసులో తదుపరి విచారణను చేపట్టనుంది.

వేద న్యూస్

గురువారం సెప్టెంబర్ 04, 2025

# యూనిస్పేస్ మెగా స్టోర్ ప్రారంభం




**వేద న్యూస్, శేరిలింగంపల్లి:**

నిర్మాణ సామగ్రి తయారీ సంస్థలలో ఒకటైన ఆపర్ణ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్ (ఏఈఎల్), గృహ రూపకల్పన, నిర్మాణ పరిష్కారాల కోసం ఆసియాలోనే అతిపెద్ద అనుభవపూర్వక గమ్య స్థానంగా హైదరాబాద్ లోని మియాపూర్ లో యునిస్పేస్ మెగా స్టోర్ ను ప్రారంభించింది. అత్యాధునిక రెండు అంతస్తులలో 105,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రతిష్టాత్మక స్టోర్ ఒకే చోట అసమానమైన శ్రేణి విభాగ అవసరాలను తీర్చే ఉత్పత్తులను అందించడం ద్వారా రిటైల్ అనుభవాన్ని పునర్నిర్మానాన్ని అందించినట్టు తెలిపారు. రెండు అంతస్తులలో విస్తరించి ఉన్న ఈ స్టోర్లో టైల్స్ , ఫ్లోరింగ్, శానిటరీవేర్, బాత్ ఫిట్టింగ్లు, మాడ్యులర్ కిచెన్లు, వార్డ్రోబ్లు, యుపివిసి మరియు అల్యూమినియం విండోస్, డోర్లు, ఎలక్ట్రికల్ మరియు లైటింగ్, ఉపకరణాలు. నిర్మాణ సామగ్రి, సాధనాలు, యంత్రాలు, అవుట్ డోర్ ఫర్నిచర్, ల్యాండ్ స్కేపింగ్ సొల్యూషన్లు మరియు మరిన్నింటితో సహా కేటగిరీ వారీగా డిస్ప్లే జోన్లు ఉన్నాయి. ఈ స్టోర్ లో ప్రత్యేకంగా నిలిచే అంశం దాని లీనమయ్యే విధానం నిపుణులైన ఇన్-హౌస్ డిజైన్ కన్సల్టెంట్ల బృందం మద్దతుతో వినియోగదారుల అనుసంధానతను మెరుగు పరచడానికి ఇంటరాక్టివ్ జోన్లు, సాంకేతిక ఆధారిత డిస్ప్లేలు, ఉత్పత్తి డెమో ప్రాంతాలు సృష్టించబడ్డాయి. మధ్యతరగతి కుటుంబాల కి అందుబాటులో ఉండే విధంగా మా స్టోర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆ దిశగా పనిచేస్తుంది అని మేనేజింగ్ డైరెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# సంతోష్ కు ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు




**వేద న్యూస్,శంకరపట్నం :**

మండలంలోని తాడికల్ గ్రామానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు కొరిమి సంతోష్ కుమార్ బుధవారం రోజున కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పామేల సత్పతి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ పురస్కారం అవార్డు అందుకున్నారు. గత 22 సంవత్సరాలుగా

వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ, ఆయన ఎంతో మంది విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా తయారు చేయడం జరిగినది. ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని వసంత్ వ్యాలీ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ, విద్యార్థులను అత్యుత్తమ క్రీడాకారులుగా తీర్చిది ద్దుతున్నారు. సంతోష్ కుమార్ కు ఈ అవార్డు రావడం పట్ల పాఠశాల చైర్మన్ బుచ్చిరెడ్డి, కరస్పాం డెంట్ స్వరూప,తో పాటు ఉపాధ్యాయ బృందం, క్రీడా సంఘాల బాధ్యులు, ఒలంపిక్ సంఘాల బాధ్యులు, ప్రభుత్వ, ప్రైవేటు వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు ఆయనను అభినందిస్తూ, హర్షం వ్యక్తం చేశారు.

# కేసీఆర్‌కు పార్టీయే ముఖ్యం కూతురు కాదు

- కవిత సస్పెన్షన్‌ను సమర్థించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి
- కేసీఆర్‌కు కుటుంబం కన్నా పార్టీయే ముఖ్యమన్న మాజీ మంత్రి
- ప్రతి కుటుంబంలో గొడవలు సహజమని వ్యాఖ్య
- కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు ఆడుతోందని మండిపాటు
- కేసీఆర్ లాంటి నేత ఉండటం తెలంగాణ అదృష్టమన్న మల్లారెడ్డి



**వేద న్యూస్ డెస్క్:**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు తన కుమార్తె, కుమారుడి కంటే పార్టీయే ముఖ్యమని, అందుకే పార్టీని ధిక్కరించిన ఎమ్మెల్సీ కవితపై వేటు వేయడం సరైన నిర్ణయమని ఆ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి అన్నారు. పార్టీ క్రమశిక్షణ విషయంలో కేసీఆర్ ఎంత కఠినంగా ఉంటారో ఈ చర్యతో మరోసారి స్పష్టమైందని ఆయన అభిప్రాయపడ్డారు. బోయిన్‌పల్లిలోని శ్రీవెంకటేశ్వర లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వినాయక చవితి పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మల్లారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కవిత సస్పెన్షన్‌పై స్పందిస్తూ, "ప్రతి కుటుంబంలో గొడవలు రావడం సహజం. అలాగే దేశంలోని ప్రతి పార్టీలో ఇలాంటి సస్పెన్షన్లు జరుగుతుంటాయి. కేసీఆర్‌కు తెలంగాణ ప్రజల శ్రేయస్సే ముఖ్యం. తన కుటుంబ సభ్యుల కోసం ఆయన పార్టీని నాశనం చేసుకోలేరు" అని అన్నారు. ఇదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కాళేశ్వరం అంశంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కాంగ్రెస్ డ్రామాలకు తెరలేపిందని మండిపడ్డారు. "ఈ విషయంలో సీబీఐ కాదు, ఎవరు వచ్చినా ఏమీ చేయలేరు. కేవలం సీబీఐ పేరు చెప్పి కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చూడటం సరికాదు. ఆయన లాంటి గొప్ప నాయకుడు తెలంగాణకు దొరకడం మన అదృష్టం" అని మల్లారెడ్డి పేర్కొన్నారు.

# పోలీస్ కార్యాలయంలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**



జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు. అనంతరం సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ఈవినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారని, జిల్లా పరిదిలో ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ముఖ్యంగా జిల్లా పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల నిర్వాహకులు, యువత జాగ్రత్తలు తీసుకోవడం కనిపించిందని, ఇదేరీతిలో నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు ఎస్పీ తెలిపారు. అనంతరం పోలీస్ పోలీస్ కార్యాలయంలో గత ఏడూ రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాథుని శోభయాత్రను ఎస్పీ ప్రారంబించగా గణపతి దేవుని ప్రతిమను డప్పు వాయిద్యాలతో, పోలీస్ అధికారులు సిబ్బంది, పిల్లలు, మహిళల కోలాటం ఆట పాటలతో అందరు ఆనందోత్సవ నృత్యాలతో కోలాహలం మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి మానేరు నదిలో నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య,సి.ఐ లు ,ఆర్ఐలు, ఎస్.ఐ లు, కార్యాలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదు



ఒక్కొక్కటిగా పరిశీలించారు. కుటుంబ సభ్యులతో కలిసి చాప మీద కూర్చొని వారిచ్చిన అల్పాహారం తీసుకున్నారు. గృహ ప్రవేశం చేసిన కుటుంబాలకు చీరలను బహూరకరించారు. గృహ ప్రవేశం చేసిన సందర్భంగా కుటుంబ సభ్యుల అనుభూతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానికుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అందరూ సంతోషంగా ఉన్నారా. సన్నబియ్యం వస్తున్నాయా. రేషన్ కార్డులు వచ్చాయా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ గ్రామానికి ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయని ప్రశ్నించినప్పుడు 312 ఇండ్లు మంజూరైనట్టు ఆనందంగా చెప్పారు. ఇండ్లు మంజూరైన వారంతా సంతోషంగా, చల్లగా ఉండాలని ముఖ్యమంత్రి గారు ఆకాంక్షిస్తూ పిల్లలను బాగా చదివించాలని, వారికి పెళ్లిళ్లయ్యాక వారికీ ఇండ్లిస్తామని చెప్పారు. గృహ ప్రవేశం చేసుకున్న ముహూర్తాన చిరు జల్లులు కురవడం శుభసంకేతమని అన్నారు. గడిచిన పదేండ్లలో ఏటా రెండు లక్షల ఇండ్లు కట్టినా రాష్ట్రంలో ఇప్పటికి 20 లక్షల ఇండ్లు పూర్తయ్యేవని అన్నారు. మొదటి విడతగా 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని చెబుతూ, వచ్చే రెండేండ్లలో మరో నాలుగున్న లక్షల ఇండ్లిస్తామని ప్రకటించారు.


# జాతీయ సమైక్యత శిబిరం





## - ఎన్సిసి పదో తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో..

**వేద న్యూస్, వరంగల్:**



ఎన్సిసి పదో తెలంగాణ బెటాలియన్ వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలో 12 రోజుల జాతీయ సమైక్యత శిబిరం రెండో రోజు నిర్వహించారు. క్యాంపు కమాండెంట్ వరంగల్ గ్రూప్ కమాం డర్ కల్నల్ సచిన్ అన్నారావు నింబా ల్కర్ వీర్ చక్ర క్యాడేట్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ.. రెండు డైరెక్టర్ రేట్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్ ,జార?ండ్ రాష్ట్రాల నుండి 600 మంది క్యాడేట్స్ ఈ సమైక్య శిబిరంలో పాల్గొన్నట్లు తెలిపారు. దేశసమైక్యత, సంస్కృతి, సాంప్రదాయాలు ,ఆహార అలవాట్లు, భాష, సాంఘిక కట్టుబాట్లు ఒకరిని ఒకరు షేర్ చేసుకునే విధంగా.. సమైక్యస్ఫూర్తితో ఒకరి సాంప్రదాయాలు మరొకరు గౌరవించే విధంగా చేయడం ఈ క్యాంపు ఉద్దేశమని వెల్లడించారు. మనం దరం భారతీయులమని విధంగా సందేశం ఇవ్వడం జరుగుతుందని, బీహార్ ,ఝార?ండ్ సంస్కృతిని తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ వివిధ బెటాలియన్ల క్యాడెడ్స్ గౌరవించడం.. వారి భాషను నేర్చుకోవడం అక్కడి సంస్కృతిని నేర్చుకోవడం.. వారి సంప్రదాయాలను నేర్చుకోవడం వారి చారిత్రక నేపథ్యం కలిగిన ప్రదేశాల ప్రాధాన్యతను తెలుసుకోవడం.. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఆహార అలవాట్లు, భాష ఓరుగల్లు సంస్కృతి సాంప్రదాయాలు వరంగల్ చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రదేశాల సందర్శన ఉంటుందన్నారు. మనందరం దేశ సమైక్యత కోసం చేయి చేయి కలిపి నిస్వార్థంగా దేశ సేవ కోసం ..యువ భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని గ్రూప్ కమాండర్ ప్రారంభ ఉపన్యాసంలో తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి పదవ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ అధికారి , క్యాంపు డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ కల్నల్ ఎస్ఎస్ రామదురై అధ్యక్షత వహించిన కార్యక్రమానికి గ్రూప్ కమాండర్ ఉపన్యసించారు. ఈ క్యాంపు శిక్షణ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారి, క్యాంపు అడ్జెంట్ కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, ఫస్ట్ ఆఫీసర్ దూడల వెంకటేష్ ,క్యాంప్ సుబేదార్ మేజర్ జై రామ్ సింగ్, జె సి ఓ లు కదం, సౌరస్య, సుతార్, సూపరి ండెంట్ అరుణ, బిహెచ్ఎం సందీప్, సందీప్ పాటిల్, నిఖిలేష్, కుమారస్వామి, సాజిని, దత్తు సతీష్ ,మహేష్, సంతోషి, రవి ,నిఖిలేష్, దీపక్,రచన, కల్పనా సింగ్, అపురువా, సరిత, కావ్య, గణేష్, అంజి, కమల్ కిషోర్, ట్రైనింగ్ అధికారులు, తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ ,బీహార్, జార?ండ్ 600 క్యాడేట్స్ ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నా రు. సాయంకాలం జరిగిన కార్యక్రమంలో వరంగల్ ఫైర్, అగ్నిమాపక కేంద్రం వారు అగ్ని ప్రమాదాల నివారణ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ ఇచ్చారని క్యాంపు డిప్యూటీ కమాండెంట్ కల్నల్ ఎస్ ఎస్ రామదురై తెలిపారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073